# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 216 | వరంగల్ | గురువారం, 20 మే 2026 | పేజీలు : 02





# ఇష్టారాజ్యంగా ధాన్యం కొనుగోలు

- **ఒకపక్క లారీలు రాకుండా ఉంటే.. మరో పక్క నిర్వాహకుల అమాత్యులకే ముందు కొనుగోలు**
- **టోకెన్ల జారీలో ముందు ఒక పద్ధతి తర్వాత ఒక పద్ధతి**
- **ఇష్టారీతిన వ్యవహరిస్తున్న ఐకేపీ కొనుగోలు నిర్వాహకులు**
- **పేరుకే కొనుగోలు గ్రామైక్య సంఘం... అంతా వీవోఏ చెప్పిందే వేదం..**
- **ఒక్కో రైతు నుంచి దాదాపు 30 కేజీల ధాన్యాన్ని సేకరిస్తున్న నిర్వాహకులు**
- **ప్రశ్నిస్తే అంతా నా ఇష్టం అంటున్న.. వీవోఏ**

**పాలకుర్తి వాణి ,పెద్దవంగర :** రాష్ట్రవ్యాప్తంగా వరి కోతలు జోరందుకున్నప్పటికీ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పటికీ పూర్తి స్థాయిలో కొనుగోలు జరగటం లేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి స్వయంగా ధాన్యం కొనుగోలు విషయంలో అలసత్వం పై ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పినా కొనుగోళ్ల జాప్యంపై ఒకవైపు రైతాంగం గగ్గోలు పెడుతుండగా.. పెద్దవంగర మండల కేంద్రంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్వాహకులు ఇష్టారిథిగా వ్యవహరిస్తున్నారు. ఒకవైపు లారీలు రాక, ఎప్పుడు వర్షాలు వస్తాయో,గాలి వానలు వస్తాయో అని రైతులు ఆందోళన చెందుతుండగా ఐకెపి సిబ్బంది ఇష్టారీతిగా వ్యవహరించడం చర్చనీయంగా మారింది.

**పేర్ల నమోదులో అవకతవకలు**

వాస్తవానికి వరి కోతలు చేసిన రైతులు హార్వెస్టర్ చేసిన రసీదును తీసుకొచ్చి కానీ లేక ఏ రోజు ఎవరెవరు రైతులు ధాన్యాన్ని కేంద్రానికి తీసుకొచ్చారు అనేది నిర్వాహకులు పరిశీలించి వరుస క్రమంలో పేర్లు నమోదు చేసుకోవాలి. కానీ ఇక్కడ ఉన్న నిర్వాహకులు వారి అమాత్యులు వరి కోతలు చేయని రైతుల పేర్లు కూడా రిజిస్టర్లో నమోదు చేసుకోవడం గమనార్హం. దీని ద్వారా వరి కోతలు చేయని రైతుల పేర్లు ముందు వరుసలో ఉండగా.. అంతకుముందే వరి కోతలు చేసి ధాన్యాన్ని కేంద్రానికి తీసుకొచ్చిన రైతుల పేర్లు వెనుకబడి ఉండడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయ శాఖ ఐకెపి సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ వ్యవసాయ శాఖ అధికారులు ధాన్యం తేమశాతాన్ని పరిశీలించి తూర్పార పట్టిన పరిశీలించి టోకెన్లు జారీ చేయాల్సి ఉంటుంది. కానీ వ్యవసాయ శాఖ అధికారులు ముందు ఒక పద్ధతి( ఏఈవో కేంద్రానికి వచ్చిన రోజు రైతులు ఎవరు వస్తె వారికి టోకెన్లు జారీ చేశారు. వెనుక వరుసలో ఉన్న వారికి కూడా) తర్వాత ఒక పద్ధతి అంటే రిజిస్టర్ల నమోదు చేసిన పేర్ల ప్రకారం టోకెన్లు జారీ చేశారు. దీనివల్ల ముందుగా వరి హార్వెస్ట్ చేసి ఐకెపి కేంద్రానికి తీసుకొచ్చిన రైతుల పేర్లు వెనక వరుసలో



ఉండడం, అసలు వరి హార్వెస్ట్ చేయని వారి పేర్లు ముందు వరుసలో నమోదు చేయడం ఇక్కడ సిబ్బంది ఇష్ట రాజ్యాంగా వ్యవహారిస్తున్నారు అనడానికి సాక్ష్యంగా చెప్పొచ్చు. ముందుగా వరి కోతలు చేసి కేంద్రానికి తీసుకొచ్చిన రైతుల ధాన్యం అక్కడే ఉండిపోవడం తమకంటే వెనుకగా వరి కోతలు చేసి కేంద్రానికి తీసుకొచ్చిన వారి ధాన్యం కొనుగోలు చేసి పంపియడం ఇక్కడ సిబ్బంది ఇష్టరీతిగా వ్యవహరిస్తున్నారని పలువురు రైతులు వాపోతున్నారు.

**ప్రశ్నిస్తే కాంట చేయరట...**

లారీల రాక ఇబ్బందితో నిర్వాహకులు రవాణా ఖర్చులు భరిస్తాం అనుకున్న వారికి ముందుగా కాంటాలు వేస్తామన్నారు. ఆ విధంగా భరించే వారికి కొంతమందికి కాంటాలు వేసినప్పటికీ..మిగతా రైతులు మేము కూడా రవాణా ఖర్చులు భరిస్తామనడంతో మళ్లీ రిజిస్టర్ లో పేర్లు నమోదు చేసుకున్న వారి పేర్ల ప్రకారం కాంటాలు వేస్తామనడం రిజిస్టర్ల పేర్ల నమోదులో ఇదేం పద్ధతి అని ప్రశ్నించిన కొందరి రైతుల ధాన్యం కొనుగోలు చేయకుండా ఉండడానికి ఈ పద్ధతిని అవలంబిస్తున్నట్లు తెలుస్తోంది.

**పైసలిస్తే ముందు కొనుగోలు**

అసలే ఆరుగాలం కష్టించి పండించిన పంటకు ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదని ఒక బాధ ఉంటే ఇక్కడ సిబ్బంది మాత్రం పైసలు ఇచ్చిన రైతుల ధాన్యాన్ని మాత్రం హాయిగా మిల్లులకు తరలిస్తుందనీ గుసగుసలు వినిపిస్తున్నాయి వ్యవసాయ శాఖ అధికారులు టోకెన్లు జారీ చేయకుండా కూడా అగ్రవర్ణాల రైతుల ధాన్యాన్ని ముందు ముందుగా కొనుగోలు చేసి కేటాయించిన మిల్లర్లకు సరఫరా చేశారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ వెనుకబడిన వర్గాలకు చెందిన రైతుల వద్దను కొనుగోలు చేయడం లేదని నిర్వాహకులు తమ అమాత్యుల ధాన్యాన్ని తమ ఇష్టారీతిగా కాంటాలు వేయిస్తున్నారని ఆయా వర్గాల రైతులు వాపోతున్నారు.


WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745




# చెక్ పవర్ తొలగిస్తే ఉద్యమమే

## ■ ఎంపీడీవోకు ఉప సర్పంచ్ ల వినతిపత్రం



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగామ జిల్లా కొడకండ్ల గ్రామ పంచాయతీల్లో ఉప సర్పంచులకు ఉన్న ఉమ్మడి చెక్ పవర్‌ను తొలగించేందుకు ప్రభుత్వం కుట్రలు చేస్తోందని, ఇలాంటి ప్రజాస్వామ్య వ్యతిరేక ఆలోచనలను వెంటనే విరమించుకోవాలని కొడకండ్ల మండలం ఉప సర్పంచుల ఫోరం ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించింది. మంగళవారం మండల కేంద్రంలో ఉప సర్పంచుల ఫోరం ప్రతినిధులు స్థానిక ఎంపీడీవో కు కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్,ఆన్‌లైన్ మీడియాలో వస్తున్న వార్తలపై వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. గతంలో కొందరు సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు కుమ్మక్కై గ్రామ నిధులను పక్కదారి పట్టిస్తూ, ప్రజాధనాన్ని యథేచ్ఛగా దోచుకున్న ఉదంతాలను వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. అటువంటి అక్రమాలకు, అవినీతికి అడ్డుకట్ట వేసేందుకే అప్పటి ప్రభుత్వం ఉప సర్పంచులకు చెక్ పవర్ కల్పించిందని తెలిపారు. ఇప్పుడు మళ్లీ ఆ హక్కును కాలరాయాలని చూడటం అంటే... గ్రామాల్లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే కాకుండా, పాత అవినీతి రాజ్యానికి మళ్లీ తలుపులు బార్లా తెరవడమేనని ఫోరం ప్రతినిధులు మండిపడ్డారు. గ్రామాల్లో ఏకపక్ష నిర్ణయాలకు తావులేకుండా ఉండేందుకే ఉప సర్పంచుల భాగస్వామ్యం అవసరమని, దాన్ని దెబ్బతీయాలని చూస్తే రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత తప్పదని వారు స్పష్టం చేశారు. గ్రామాభివృద్ధిని అడ్డుకుంటూ, ఉప సర్పంచుల హక్కులను కాలరాసే ప్రయత్నం ఎవరు చేసినా రాజకీయంగా, ప్రజాస్వామ్యబద్ధంగా గట్టిగా ఎదుర్కొంటామని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ ప్రమాదకరమైన ఆలోచనలను పక్కనపెట్టి, ఉప సర్పంచుల గౌరవాన్ని, అధికారాలను యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల ఉప సర్పంచ్ మొహమ్మద్ షన్న , రంగాపురం ఉప సర్పంచ్ వెంకటయ్య, నర్సింగాపురం ఉప సర్పంచ్ కప్పల రంగయ్య, ఏడునుతుల ఉపసర్పంచ్ మహమ్మద్ యాకుబ్ పాషా, రామావరం ఉపసర్పంచ్ శ్రీనివాస్, లక్ష్మక్క పల్లి ఉపసర్పంచ్ రెహమాన్ పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన కడియం



**పాలకుర్తి వాణి, చిల్పూర్ :** మండలం రాజవరం గ్రామంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు ఏవిధంగా జరుగుతున్నాయి, ధాన్యం రవాణాలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని రైతులను, కొనుగోలు కేంద్రం నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. దింతో కొనుగోలు కేంద్రానికి అలాట్ అయిన మిల్లు యాజమాన్యం మాత్రం మిల్లులో కాలి లేదని ధాన్యం తీసుకోవడానికి నిరాకరిస్తున్నారని తెలిపారు. కొనుగోలు కేంద్రంలో ఇంకా 50శాతం ధాన్యం ఉందని దింతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే కి తెలిపారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే వెంటనే జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కి ఫోన్ చేసి రాజవరం కొనుగోలు కేంద్రంలోని పరిస్థితిని వివరించారు. రాజవరం కొనుగోలు కేంద్రంతో పాటు చాలా కొనుగోలు కేంద్రాలలో మిల్లుర్లతో సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. వెంటనే మిల్లుల రిట్యాగింగ్ చేయాలని సూచించారు. దింతో వీలైనంత తొందరలో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పోస్ట్ మార్టమ్ సౌకర్యం కల్పించాలి



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకులు మారిన ప్రజల అవస్థలు తిరడం లేదని సీపీఐ ఎల్ ఎల్ లిబరేషన్ పార్టీ మండల కార్యదర్శి కొనకటి కళింగ రాజు అన్నారు. మంగళవారం జనగాం జిల్లా పాలకుర్తి మండలకేంద్రంలో లక్షలు వెచ్చించి లక్షణంగా వదిలేసినా పోస్ట్ మార్టమ్ గది తన పార్టీ నాయకులతో కల్సి సందర్శించారు. ఈ సందర్భంగా కళింగరాజు మాట్లాడుతూ ఏండ్లు గడుస్తున్న లక్షల కోసి నిర్మించిన పోస్ట్ మార్టం గదిని ప్రజల సౌకర్యార్థం ఉపయోగంలోకి తీసుకురాకపోవడంలో కొట్టొచ్చినట్లుగా కనబడుతుందని కళింగ రాజు అన్నారు అనేక సౌకర్యాలు కల్పించినప్పటికీ చిన్న చిన్న కారణాల లేమితో ప్రజల సౌకర్యార్థం ఉపయోగించకపోవడంతో ఇక్కడి ప్రజలు అనేక కష్టాలకు కోర్చి జనగామ, వరంగల్ లాంటి సుదూర ప్రాంతాలకు పోస్టుమార్టం కోసం వెళ్ళుతుండ డంతో ప్రజలు ఆర్థికంగా చలా నష్టపోతున్నారని అయన అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే పోస్టుమార్టం సౌకర్యం కల్పించి ఇక్కడి ప్రాంత ప్రజల అవస్థలు తీర్చాలని కళింగరాజు డిమాండ్ చేశారు. అంతకు ముందు ఆసుపత్రి సివిల్ అసిస్టెంట్ సర్జన్ అపర్ణ ను కలిసి పోస్ట్ మార్టమ్ సౌకర్యం అందుబాటులోకి రాకపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు జీడీ సోమయ్య. తూర్పటి సారయ్య. మహంకాళి శ్రీనివాస్. ఆర్ వై ఎల్ నాయకులు గ్యార రాజు. పెద్ది రాహుల్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** డీలర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం, బత్తుల రమేష్ బాబు కార్యవర్గం కలిసి సివిల్ సప్లై కమిషనర్ కార్యాలయంలో జాయింట్ కమిషనర్ కలిసి వినతి పత్రం సమర్పించారు.హైదరాబాదులో సివిల్ సప్లై కమిషనర్ ఆఫీస్ లో బత్తుల రమేష్ బాబు కార్యవర్గం కలిసి మూడు నెలల కమిషన్ కోసం కమిషనర్ సివిల్ కమిషనర్ ఆఫీసులో కమీషనర్ ని కలవగా, కమిషనర్ మీటింగ్ లో ఉండడంతో జాయింట్ కమిషనర్ కలిసి వినతి పత్రం సమర్పించారు. మూడు నెలల కమిషన్, హెల్త్ కార్డు, దిగుమతి హమాలి, స్టేట్ కమిషన్ సెంట్రల్ కమిషన్ ఒకేసారి ఇవ్వాలి, రాష్ట్రవ్యాప్తంగా గోధుమలు ఇవ్వాలని ఐదు డిమాండ్లతో లెటర్ అందజేశారు. కార్యక్రమంలో బత్తుల రమేష్ బాబు, కార్యవర్గ ప్రతినిధులు మమ్మద్ సాదిక్ పాషా రెడ్డి మల్ల హనుమాన్లు, చిలగాని మోహన్, పులిమామిడి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# ఆన్ లైన్ మందుల విక్రయాలపై నిరసన..!

## నేడు ఆల్ ఇండియా మెడికల్ షాప్ ల బంద్ కు పిలుపు.



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ (AIOCD) దేశవ్యాప్త పిలుపు మేరకు 20న జనగాం జిల్లా పాలకుర్తి మండలంలోని అన్ని మెడికల్ షాపులు స్వచ్ఛందంగా బంద్ నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు పబ్బా సంతోష్ కుమార్, కార్యదర్శి చిదురాల మహేందర్, జిల్లా నాయకుడు బిట్ల రాం ప్రభాకర్, గౌరవ అధ్యక్షులు సుతూరి శ్రీనివాస్ తెలిపారు. బంద్‌కు సంబంధించి పాలకుర్తి మండల కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు కలిసి పాలకుర్తి సబ్ ఇన్‌స్పెక్టర్ కి, మండల రెవెన్యూ అధికారిణి (MRO)కి వినతిపత్రాన్ని అందజేశామని అన్నారు.దేశవ్యాప్తంగా మెడికల్ రంగం ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యల పరిష్కారం కోసం ఈ బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా జరుగుతున్న అనియంత్రిత మందుల విక్రయాలను కట్టడి చేయాలని,కార్పొరేట్ సంస్థలు ఇస్తున్న అధిక డిస్కౌంట్ల వల్ల చిన్న మెడికల్ షాపులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను నివారించాలని అన్నారు.నకిలీ,నాణ్యతలేని మందుల విక్రయాలను పూర్తిగా అరికట్టాలని తెలిపారు.ఫార్మసీ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని,ప్రస్తుతం ఆన్‌లైన్ మెడిసిన్ విక్రయాల కారణంగా గ్రామీణ,చిన్న పట్టణ ప్రాంతాల్లో ఉన్న అనేక మెడికల్ షాపులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని వారన్నారు.వైద్యుల సలహా లేకుండా మందులు ఆర్డర్ చేయడం వల్ల ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. అర్హత కలిగిన ఫార్మసిస్టు పర్యవేక్షణ లేకుండా మందులను ఆన్‌లైన్ ద్వారా పంపిణీ చేయడం ప్రజారోగ్యానికి హానికరమైనదే కాకుండా చట్ట విరుద్ధమైన, నేరపూరిత వ్యవస్థగా పరిగణించబడుతుందని తెలిపారు.దీనివల్ల నకిలీ మందులు, గడువు ముగిసిన మందులు,తప్పు మందులు ప్రజలకు చేరే ప్రమాదం పెరుగుతోందని ఆవేద రెక్కలు చేశారు. భారీ డిస్కౌంట్ల పేరుతో మధ్యతరగతి ప్రజలను ఆకర్షిస్తూ నాణ్యతలేని మందులను విక్రయించే పరిస్థితులు నెలకొంటున్నయని వారు ఆరోపించారు. ప్రజల ఆరోగ్య రక్షణ, చిన్న వ్యాపారుల సంక్షేమం,ఫార్మసీ వ్యవస్థ పరిరక్షణ కోసమే ఈ బంద్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.అత్యవసర అవసరాల కొరకు క్రింది ఫోన్ నెంబర్లు అందుబాటులో ఉంటాయని పబ్బా సంతోష్9390143842, చిదురాల మహందర్ 9603004371. ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు పబ్బా సంతోష్, కార్యదర్శి చిదురాల మహందర్, జిల్లా నాయకులు బిట్ల రామ్ ప్రభాకర్, గౌరవ అధ్యక్షులు సుతారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



**పాలకుర్తి వాణి, జనగామ :** అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న పేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి (CMRF) ఎంతో ఆసరాగా నిలుస్తోందని టీఆర్పీ చీఫ్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. మంగళవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో జనగామ జిల్లా కేంద్రానికి చెందిన చామకూర చంద్రయ్యకు రూ.24,000, యాదాద్రి భువనగిరి జిల్లా మాదాపురానికి చెందిన లింగం కృష్ణకు రూ.48,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన చేతులమీదుగా పంపిణీ చేశారు.ప్రభుత్వం నుండి సాయం అందేలా ప్రత్యేక చొరవ తీసుకుని, త్వరగా చెక్కులు మంజూరు చేయించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341